జార్జిరెడ్డి వర్ధంతి

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 11 : జార్జి రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో గురువారం ఆయన చిత్రపటానికి పీడీఎస్‌యూ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ జార్జిరెడ్డి జీవిత చరిత్ర విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాజేశ్, తిరుపతి, శ్రీను, ఆకాశ్, వేణు, విద్యార్థులు తదితరులున్నారు.

పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఏప్రిల్ 11: ఈ నెల 14 న ఆదివారం కరీంనగర్ లో నిర్వహించే మున్నూరుకాపు పటేల్ యూత్ గర్జన మహా సభను విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు అడప సతీశ్ గురువారం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వెయ్యి మందితో బాల బాలిక వసతి గృహం ఏర్పాటు, కాపు కులస్తులను పటేల్ గెజిట్ కోసం ఈ సభలో తీర్మానించనున్నట్లు తెలిపారు. మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

నవ్య (ఫైల్)

జన్నారం, ఏప్రిల్ 11 : మండలంలోని మురిమడుగుకు చెందిన గద్దల నవ్య(28)కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మృత్యుంజయ సర్కార్ తెలిపారు. ఎస్ఐ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నవ్య 10 రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నది. బుధవారం మరింత తీవ్రం కావడంతో భరించలేక ఇంటి సమీపంలోని పశువుల కొట్టంలో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి మంచిర్యాల దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. నవ్య ఉట్నూర్ ఆర్డీవో కార్యాలయంలో పని చేస్తున్నది. ఆమెకు భర్త, కొడుకు, కూతురు ఉన్నారు. మృతురాలి తల్లి గంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

చింతలమానేపల్లి : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్, నాయకులు

సీసీసీ నస్పూర్ : శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు

రెబ్బెన : శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భక్తి శ్రద్ధలతో రంజాన్

- ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మంచిర్యాల ఏసీసీ/సీసీసీ నస్పూర్/దండేపల్లి, ఏప్రిల్ 22 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆండాలమ్మ కాలనీ, బస్టాండ్ వద్ద గల ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నస్పూర్ పట్టణంలో సీసీసీ టౌన్‌షిప్, గాంధీనగర్, ఫ్లడ్‌కాలనీ, విలేజ్‌నస్పూర్ ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. వారికి ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ఆకుల ఆశోక్ ఆధ్వర్యంలో సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దండేపల్లి మండల కేంద్రంతో పాటు తాళ్లపేట, ముత్యంపేట, ద్వారక గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో

తాండూర్/వేమనపల్లి/కన్నెపల్లి, ఏప్రిల్ 11 : తాండూర్ మండలకేంద్రంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, స్థానిక నాయకులతో కలిసి ముస్లింలు, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఇసా కుటుంబ సభ్యులకు తెలిపారు. వేమనపల్లి మండల కేంద్రంతో పాటు నీల్వాయిలో ప్రార్థనలు చేశారు. ఎంపీటీసీ సంతోష్‌కుమార్ ముస్లింల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, మాజీ సర్పంచ్ గాలి మధు, పూర్ణచందర్‌రెడ్డి, సమ్మయ్య, ముస్లింలు పాల్గొన్నారు. కన్నెపల్లి, భీమిని మండల కేంద్రాలతో పాటు ముత్తాపూర్, వడాల గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చెన్నూర్ నియోజకవర్గంలో..

మందమర్రి/కోటపల్లి/భీమారం/జైపూర్/ రామకృష్ణాపూర్/మందమర్రి రూరల్, ఏప్రిల్ 11: మందమర్రి పట్టణంలో మార్కెట్, పాత బస్టాండ్ ఏరియాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాకు వెళ్లి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో రామకృష్ణాపూర్ పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం ఈద్గాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి అక్బర్ అలీ, డా. ఎండీ సలీమ్, తదితరులు పాల్గొన్నారు. కోటపల్లి మండలంలో వేడుకల్లో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మొహియుద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు. భీమారం, జైపూర్ మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో..

జన్నారం, ఏప్రిల్ 11 : మండల కేంద్రంతో పలు గ్రామాల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ కవ్వాల్‌లో బీఆర్ఎస్ నాయకుడు ఫజల్‌ఖాన్, మున్వర్ అలీఖాన్ ఇళ్లల్లో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, గట్టు మహేశ్, మున్వర్‌అలీఖాన్, అల్ల నరేశ్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కవ్వాల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీఖాన్, పొనకల్‌లోని సయ్యద్ ఇసాక్, సయ్యద్ పసిఉల్లా ఇండ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

తాండూర్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్/చింతలమానేపల్లి/వాంకిడి/కెరమెరి/దహెగాం/రెబ్బెన/జైనూర్/లింగాపూర్/కౌటాల/బెజ్జూర్/ సిర్పూర్(టీ) ఏప్రిల్ 11 : జిల్లా కేంద్రంలోని బాబాపూర్ రహదారికి వెళ్లే ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారికి ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, వైస్ ఎంపీపీ సుంకరి మంగా పెంటయ్య, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, బాబురావు, భీమేశ్, అబ్దుల్లా, సలాం, నిసార్, వెంకన్న, మల్లేశ్ శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ సదయ్య ఆధ్వర్యంలో సీఐ సతీశ్ ఎస్ఐలు ప్రవీణ్, మహేందర్, రాజేశ్వర్, కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ దండె విఠల్

చింతలమానేపల్లి మండలంలో బాబాసాగర్‌లో మండల కోఆప్షన్ సభ్యుడు నాజీమ్ హుస్సేన్ నివాసంలో రంజాన్ వేడుకల్లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. మండలంలోని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ డుబ్బుల నానయ్య, నాయకులు డుబ్బుల వెంకయ్య, తోంబ్రే మారుతి, శ్రీనివాస్, పిప్రే మల్లేశ్, జాబరి భాస్కర్, పోశన్న, జగదీశ్ తివారీ, ఎమ్మాజీ, బండి మహేశ్, రవీందర్, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బెజ్జూర్ మండల కేంద్రంలో ముస్లింలకు ఎమ్మెల్సీ దండె విఠల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు కేసీఆర్ సర్కారు హయాంలో రంజాన్ కానుకలు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఏ పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాజా సమీయుద్దీన్, నాహెర్‌అలీ, అన్సార్ హుస్సేన్, జావీద్ అలీఖాన్, ఆబీద్ అలీఖాన్, నాయకులు సోయం చిన్నయ్య, రాణా, శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు. వాంకిడి కెరమెరి దహెగాం, రెబ్బెన, జైనూర్, లింగాపూర్, సిర్పూర్(టీ) మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో ఈద్గాలు, మసీదుల ప్రత్యేక ప్రార్థనలు చేసి వేడుకలు నిర్వహించారు. ముస్లింలకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

మంచిర్యాల ఏసీసీ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మందమర్రి : ముస్లింలతో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

కోటపల్లి : వేడుకల్లో పాల్గొన్న మంచిర్యాల జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అజ్గర్ మొహియుద్దీన్

ఘనంగా మహాత్మా జ్యోతిబాఫూలే జయంతి

- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు

మంచిర్యాల టౌన్ : జ్యోతిబాఫూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ జాగృతి నాయకులు

చెన్నూర్ : జ్యోతిబాఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలను గురువారం తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు రమేశ్, సదానందం, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మాదేవి, నాగలక్ష్మి, నాయకులు సూరయ్య, విజయ్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, సుదర్శన్, ఆంజనేయులు, గణేశ్, దేవేందర్ తదితరులున్నారు.

టీవీయూవీ, జేవీఎస్ ఆధ్వర్యంలో..

తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ), జాతీయ విద్యార్థి సమాఖ్య (జేవీఎస్)లు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీవీయూవీ రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జేవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, కార్తిక్, శ్యాం, ప్రకాశ్, మధూకర్, రాజ్ కుమార్, అర్జున్, నగేశ్, శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజావేణు, కోశాధికారి కిరణ్, కార్యదర్శి కిరణ్ కుమార్, తిరుపతి, తిరుపతి, దుర్గయ్య, ఆగాచారి, రాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీసీ, ఎస్టీ బాయ్స్ హాస్టల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ, అరవింద్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌పీ ఆధ్వర్యంలో...

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖాన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కట్ట పవన్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి సిరికొండ బోస్, ప్రధాన కార్యదర్శి పార్నంది రమేశ్ చంద్ర, గుడికందుల తిరుపతి, దుగుట రాజ్ కుమార్, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ మండలంలో..

హాజీపూర్, ఏప్రిల్ 11 : మండలంలో దొనబండ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ జాడి సత్యం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాసిపేట మండలంలో..

కాసిపేట, ఏప్రిల్ 11 : కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జాడి పోశం, సాంస్కృతిక ఇన్‌చార్జి గొడిశెల బాపు, సలహాదారులు మద్దినేని చిన్న భీమయ్య, దాగం మల్లేశ్, పల్లె మల్లయ్య, కార్యదర్శి గొడిశెల సురేందర్, సహాయ కార్యదర్శి అగ్గి వెంకటస్వామి, లంక లక్ష్మణ్, రాంటెంకి వాస్‌దేవ్, పెద్దపల్లి శంకర్, కలవల శ్రీనివాస్, సిరాజ్‌ఖాన్ గొడిశెల క్రాంతి పాల్గొన్నారు. సోమగూడెం శిశు మందిర్ క్రీడా మైదానంలో వాకర్స్, క్రీడాకారులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంకె రవి, సిద్ధయ్య, శ్రీనివాస్, రమేశ్, పోశం, భానేశ్, వెంకన్న, కిరణ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, ఏప్రిల్ 11 : మండలకేంద్రం ఐబీలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండల కార్యదర్శి దాగాం రాజారాం, కొండు వెంకటరమణ, బీ ప్రకాశ్, దుర్గం నానయ్య, బొల్లం రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, ఏప్రిల్ 11: చెన్నూర్ పట్టణంలో జ్యోతి బాపూలే విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మహాత్మా జ్యోతి బాపూలే యువజన సంఘం నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు, కవులు, రచయితలు, కళాకారులున్నారు.

కోటపల్లి మండలంలో..

కోటపల్లి, ఏప్రిల్ 11 : కోటపల్లి మండలంలోని లక్ష్మీపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో స్థానిక నాయకులు బొడంకి చందు, బజ్జూరి వెంకటేశ్, అడప తిరుపతి, గంగన్న, స్వప్న, సౌజన్య, అంజలి, అభి, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ మండలంలో..

జైపూర్, ఏప్రిల్ 11: జైపూర్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సహ కార్యవర్గ సభ్యుడు మోర్ల మధూకర్, జైపూర్ ఉప మండల ప్రముఖ్ మంథెన ఉదయ్‌కిరణ్, సభ్యులు శివాజీ, వేముల సాయికిరణ్, సొల్లూరి సంజయ్, మంథెన రవితేజ, పల్లికొండ వెంకటేశ్, వేల్పుల శివ, జనగామ నితిన్, సంతోషం గణేశ్‌రెడ్డి, రిక్కుల సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

మందమర్రిలో..

మందమర్రి, ఏప్రిల్ 11: మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీ శ్యాంసుందర్, బెక్కం ప్రసాద్, ఇచ్చినూరి రవీందర్, గేలె అశోక చక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం, ఏప్రిల్ 11 : జన్నారంలో అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు సిటిమల భరత్‌కుమార్ నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎం ఇందయ్య మహారాజ్, దుమల్ల రమేశ్, ప్రవీణ్, కోడూరి చంద్రయ్య, కేపీ నర్సిహులు, గోపి సత్యనారాయణ, బీ ప్రభుదాస్, టీ రాజేశ్వర్, శివ, బీర్‌నేని రాజన్నయాదవ్, గంగాన్న, మర్యాదరామన్న, విజేందర్, జనార్దన్, గంగాధర్, తదితరులు న్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిబాపూలే 197 వ జయంతి వేడుకలను డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, టీఎస్‌జీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం దినకర్, గోడిసెల కార్తిక్, కోట శ్రీనివాస్, గేడం టీకానంద్, చాపిడి పురుషోత్తం, ఆత్మకూరి సతీశ్, వడ్లూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. అంబేద్కర్‌చౌక్ వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేశ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, బాలేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, నాయకులు మనోహర్, ఆత్రం భీమ్‌రావ్, మడవి జలపతిరావు, పిప్రే సాయి, రామ, నాందేవ్, మనోహర్ తదితరులు ఉన్నారు.

వాంకిడిలో..

వాంకిడి, ఏప్రిల్ 11 : వాంకిడిలో మాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల అధ్యక్షుడు వాడై బాబురావు, రాష్ట్ర అధ్యక్షుడు గుర్నులే నారాయణ, డివిజన్ అధ్యక్షుడు గురునులే మెంగాజీ, యువజన మండల అధ్యక్షుడు మొహుర్లే అశోక్, మండల ప్రధాన కార్యదర్శి సెండే వాసు, మండల కోశాధికారి బెండరే కృష్ణ, సెండే సుధాకర్, బెండరే దివాకర్, గౌరయ్య, వివిధ గ్రామ పటేళ్లు గ్రామ అధ్యక్షుడు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల, ఏప్రిల్ 11 : కౌటాలలో బస్టాండ్ వద్ద జ్యోతి బాపూలే విగ్రహానికి మాలీ సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్‌రావు, మండల అధ్యక్షుడు నికోడే గంగారాం, రాష్ట్ర కార్యదర్శి ఆదె నాందేవ్, ఉపాధ్యక్షుడు నాందేవ్, మన్నెవార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్య, ముత్తంపేట మాజీ సర్పంచ్ ఆదె శ్రీనివాస్, నాయకులు రాము, బాబురావు, ముక్తేశ్వర్, శంకర్, మోర్లె వేణు, గోపి, వెంకటి, ప్రసాద్, తదితరులున్నారు.

కౌటాల : పూలే విగ్రహం నివాళులర్పిస్తున్న మాలీ సంఘం నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : నివాళులర్పిస్తున్న నాయకులు

వాంకిడి: నివాళులర్పిస్తున్న మాలీ సంఘం నాయకులు

సింగరేణి

వర్క్‌షాప్‌లో పూలే జయంతి వేడుకలు

వర్క్‌షాప్‌లో కేక్‌కట్ చేస్తున్న అధికారులు, నాయకులు

మందమర్రి, ఏప్రిల్ 11: సింగరేణి మందమర్రి ఏరియాలోని వర్క్‌షాప్‌లో గురువారం జ్యోతిబాపూలే పూలే చిత్ర పటానికి వర్క్‌షాప్ అధికారులతో పాటు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు, కార్మికులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం నాగరాజు, వర్క్‌షాప్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సత్యాగౌడ్, నాగుల శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, వర్క్‌మన్ ఇన్‌స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, పిట్ కార్యదర్శి సీహెచ్.శర్మ, నాయకులు పెద్దపెల్లి బానయ్య, కంది శ్రీనివాస్, పారుపెల్లి రాజేశం, పోగ్రాం ఆర్గనైజర్ ఎగ్గేటి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

న్యూలైఫ్ ప్రెయర్ సొసైటీ ఆధ్వర్యంలో..

నోట్‌బుక్స్ అందజేస్తున్న సొసైటీ నాయకుల, సభ్యులు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 11: మండలంలోని గుల్లకోటలో న్యూలైఫ్ ప్రెయర్ సొసైటీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు బొడ్డు రవి జోసెఫ్ మాట్లాడుతూ సంకల్పంతో చెన్నైకి చెందిన లిట్రసీ ఇండియా ట్రస్ట్ వారి సహకారంతో గ్రామంలో సుమారు పది వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పాల్ సుధాకర్, ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ స్వరూపారాణి, బైరం లింగన్న, ప్రభుదాస్, చరణ్, సుస్మిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రంగపేటలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ, మహేందర్, నర్యయ్య, సతీశ్, రవి, సిసీంద్రి. వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

తాగునీటి ఇబ్బందులు పరిష్కరిస్తాం

- నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్

జ్యోతినగర్‌లో నీటి సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ సతీశ్

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 11: వేసవిలో నస్పూర్ మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ చిట్యాల సతీశ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మున్సిపల్ పరిధిలోని 10, 11వ వార్డు జ్యోతినగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పైప్‌లైన్లకు మరమ్మతులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

బోర్ మోటర్లకు మరమ్మతులు

మరమ్మతులు చేపిస్తున్న పంచాయతీ కార్యదర్శి రవి

భీమారం, ఏప్రిల్ 11 : 'జలగోస' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో గురువారం ప్రచురించిన వార్తకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు